శ్రామికవర్గ విముక్తికై పోరాడిన సుబ్బరాజు

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని రాఘవేంద్రరావు

విశాలాంధ్ర - విశాఖ: సీపీఐ సీనియర్ నాయకుడు, జాతీయ బ్యాంకుల యూనియన్ పూర్వ నేత, విశాఖ పట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ పూర్వ పాలకవర్గ సభ్యుడు కెవి సుబ్బరాజు అకాల మృతి అటు కార్మిక వర్గానికి, ఇటు కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని రాఘవేంద్రరావు అన్నారు. కెవి సుబ్బరాజు సంతాప సభ సీపీఐ విశాఖ జిల్లా కార్యాలయంలో బుధవారం సీపీఐ జిల్లా కార్యదర్శి సభ్యుడు జిఎస్‌జె అచ్యుతరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుబ్బరాజు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేశారని, ముఖ్యంగా శ్రామిక వర్గ విముక్తికై కమ్యూనిస్టు పార్టీ పటిష్టతకు ఎనలేని కృషి చేశారన్నారు. ప్రత్యక్ష ఆందోళనలలో పాల్గొనకపోయినా పార్టీ నివేదికలు, అనువాదాలు, ఎన్నికల విధుల్లో చురుకుగా పాల్గొనేవారని అన్నారు. వృత్తి రీత్యా ఉద్యోగస్థుడైనా ఖాళీ సమయాల్లో పార్టీ పనికి తన సమయాన్ని కేటాయించేవారని చెప్పారు. కో ఆపరేటివ్ బ్యాంక్ పాలకవర్గ సభ్యుడుగా ఉంటూ అతిరిలువైన సూచనలు, సలహాలు ఇచ్చి బ్యాంక్ పురోభివృద్ధికి అహర్నిశలూ పరితపించేవారని గుర్తు చేశారు. పార్టీలో కానీ, బ్యాంకులో కాని సూచనదర్వంతో ఎంతో స్నేహశీలిగా వ్యవహరిస్తూ ఉండేవారని అన్నారు. సుబ్బరాజు ఆశయాలను నేటితరం యువ కమ్యూనిస్టు కార్యకర్తలు, నేతలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.సత్యనారాయణ, కె.సత్యాంజనేయ, ఎస్‌కె రెహమాన్, పి.చంద్రశేఖర్, క్షేత్రపాల్, బ్యాంక్ సహాయ ముఖ్య నిర్వాహణ అధికారిని వరలక్ష్మి, యూనియన్ నేతలు ఎర్రయ్యరెడ్డి, రెడ్డి శ్రీనివాస్, విశాఖపట్నం హార్బర్ అండ్ పోర్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బిసిహెచ్ మసేన్, సీనియర్ నాయకులు దేవరకొండ మార్కండేయులు పాల్గొన్నారు.

సుబ్బరాజు మృతి పార్టీకి తీరనిలోటు
సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీఎస్ఎన్

కెవి సుబ్బరాజు మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. సుబ్బరాజు మృతి వార్త తెలుసుకున్న జెవి సత్యనారాయణ మూర్తి, సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజులు హైదరాబాద్‌కు వెళ్ళి సుబ్బరాజు అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు. సుబ్బరాజు పార్థివ దేహాన్ని పాడిపై మోసుకెళ్ళి శ్మశానవాటికలో దహన సంస్కారాలు నిర్వహించారు. సుబ్బరాజుతో వారికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. సుబ్బరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి సానుభూతిని ప్రకటించారు. హైదరాబాద్‌లో జరిగిన అంత్యక్రియల్లో విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

ఒత్తిడులకు దూరంగా విద్యాభ్యాసం జరగాలి

విశాలాంధ్ర - మధురవాడ: విద్యాభ్యాసం సమాజాన్ని నిర్మించడానికి, దేశ ప్రగతికి దోహద పడేదిగా ఉండాలని అయితే నేడు విద్యాలయాలలో, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ వంటి ప్రఖ్యాత సంస్థలలో అధ్యాపకులు, ప్రొఫెసర్ స్థాయిలోని వారు తీవ్ర ఒత్తిడుల మధ్య పనిచేస్తున్నారని దాని ప్రభావం ఎంతోమంది విద్యార్థులపై పడుతోందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు, ఆధ్యాత్మిక వేత్త గురుదేవ్ రవిశంకర్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక సంస్థ ఆర్ట్ ఆఫ్ లివింగ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా బుధవారం నిర్వహించిన విద్యావేత్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఒత్తిడుల నుంచి బయట పడే మార్గం తెలియక కొందరు యువత ఆత్మహత్యలకు పాల్పడుతుండగా మరికొందరు మత్తుమందుల బారిన పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్, గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, గీతం బిజినెస్ ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ పాల్గొన్నారు.

నూతన జేసీగా భావన వశిష్ట్

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: అల్లూరి జిల్లా నూతన సంయుక్త కలెక్టర్‌గా భావన వశిష్ట్ బాధ్యతలు స్వీకరించారు. భావన జేసీగా జిల్లాకు రాకముందు గ్రామ, వార్డు సచివాలయ శాఖ అదనపు సంచాలకులుగా పని చేశారు. 2019 బ్యాచ్‌కు చెందిన భావన వశిష్ట్ సహాయ కలెక్టర్‌గా కృష్ణా జిల్లాలో శిక్షణ పొందిన అనంతరం పార్వతీపురం సబ్ కలెక్టర్‌గా పని చేశారు. తదుపరి గ్రామ, వార్డు సచివాలయ శాఖకు బదిలీపై వెళ్ళిన ఆమె ఇటీవల జరిగిన బదిలీలలో ప్రస్తుత జేసీ కార్తిక్ స్థానంలో నూతన జేసీగా బదిలీపై జాయిన్ అయ్యారు.

సర్పంచ్‌కు సన్మానం

విశాలాంధ్ర - భీమిలి: గణతంత్ర దినోత్సవంలో భాగంగా ఉత్తమ పంచాయతీ సర్పంచ్ అవార్డు తీసుకున్న ఛాయా గౌతమి చంద్రశేఖర్‌ను భీమిలి మండలం టి. నగరపాలెం శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో సన్మానించారు. పంచాయతీ అభివృద్ధికి ఎనలేని కృషి చేసినందు వల్ల ఈ అవార్డు దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పల్ల నీలిమ సన్యాసిరావు, వైస్ ప్రెసిడెంట్ గారి బంగార్రాజు, వార్డ్ మెంబర్ సూరిబాబు, మాజీ ఎంపీటీసీ అప్పలనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ స్టీల్‌ప్లాంట్‌ని ప్రైవేట్ పరం చెయ్యొద్దు అని దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) విశాఖ జిల్లా సమితి సెక్రటరీ గుడాల రాంబాబు అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జేవీ ప్రభాకర్ విజ్ఞాన ఆతిథిగా పాల్గొని మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్‌ని ప్రభుత్వ రంగ సంస్థలోనే నడపాలని, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు 32 మంది ప్రాణాలు అర్పించి సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థ అని కాపాడుకుందాం అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరి విడనాడాలని ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి విశాఖ జిల్లా నాయకులు కే.రవి, చిరంజీవి, బి.రాము, సరస్వతి, దేవుడమ్మ తదితరులు పాల్గొన్నారు.

భారత్-ఇంగ్లాండ్ క్రికెటర్ల సందడి

విశాలాంధ్ర - పీఎం పాలెం: పీఎం పాలెంలోని డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం బుధవారం భారత్-ఇంగ్లాండ్ ఆటగాళ్లతో సందడి నెలకొంది. ఏసీఏ-వీడీసీఏ 'బి' గ్రౌండ్‌లో టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ, సిరాజ్, శుభ్‌మన్, కెఎస్ భరత్ తదితర ఆటగాళ్లు ప్రాక్టీస్ చేశారు. అదేవిధంగా ఇంగ్లాండ్ క్రికెటర్లు కూడా ప్రాక్టీస్‌లో మునిగిపోయారు. డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో శుక్రవారం నుంచి 6న వరకు నిర్వహించనున్న రెండో టెస్టు మ్యాచ్‌లో భారత్-ఇంగ్లాండ్ జట్లు తలపడనున్నాయి.

చంద్రబాబు రా కదలిరాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - వి.మాడుగుల: టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు ఫిబ్రవరి 5వ తేదీన కె.కోటపాడు మండలం చంద్రయ్యపాలెం వద్ద రా కదలిరా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మాడుగుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పివిజి.కుమార్ తెలిపారు. బుధవారం అడ్డేపల్లి జగ్గారావు అధ్యక్షతన మాడుగుల పార్టీ కార్యాలయంలో టిడిపి, జనసేన నాయకులతో సమావేశమయ్యారు. మాడుగుల మండలాలలో ఉన్న టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శ్రేయోభిలాషులు అందరూ మండలం నుంచి సుమారు పదివేల మంది వరకు వెళ్లటం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు పుప్పాల అప్పలరాజు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఉండూరు దేవుడు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, యూనిట్ ఇన్‌చార్జ్ లెక్కల కాశి బాబు, మజ్జి బాబ్జి, అప్పన వెంకటరమణ, చింతలపాటి కళ్యాణ చక్రవర్తి, జెల్లి సూర్యప్రకాశ్, పెంటకోట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ ఎంప్లాయిస్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: రాష్ట్రంలో వివిధ హాస్పిటల్లో పెండింగ్‌లో ఉన్న వైద్య ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి అప్పారావు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎన్టీఆర్ హాస్పిటల్‌లో సంఘం సమావేశం జరిగింది. ముందుగా సంఘం నూతన క్యాలెండర్‌ను అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్ లక్ష్మణ శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజు ప్రేమ్, డాక్టర్ తులసి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కోన లక్ష్మణ, వాయిబోయిన శేఖర్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు భారతి, దేవి, నాగమణి, వరప్రసాద్, తిరుమలరావు, కోరుపోలు సత్తిబాబు, సామ్యు, రాజశేఖర్, సూరిబాబు, సుధీర్, సాంతోష్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ వాలంటీరుతో సహ పలువురిపై కేసు

విశాలాంధ్ర - పరవాడ: వారసత్వ స్థల వివాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు వ్యక్తులు మరో కుటుంబంపై దాడి చేసి తీవ్రంగా గాయపరచిన సంఘటన పరవాడ మండలం పెదముషిడివాడ శివారు నాగవానిపాలెంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. బాధితుడు నారపిన్ని అప్పారావు అతని భార్య పైడమ్మ, కుమార్తె యశోదలు ఇంట్లో ఉన్న సమయంలో నారపిన్ని శ్రీనివాసరావు, నారపిన్ని పైడిరాజు (గ్రామ వాలంటీర్), నారపిన్ని శ్యాంకుమార్, నారపిన్ని లక్ష్మి, నారపిన్ని లక్ష్మి, నారపిన్ని సుబ్బలక్ష్మి, నారపిన్ని దేవిశ్రీలు అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించి కర్రతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ దాడిలో అప్పారావు చేయి విరిగి పోయింది. బాధితుడు నారపిన్ని అప్పారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పరవాడ ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అలాగే అప్పారావు, అతని భార్య పైడమ్మ, కుమార్తె యశోదలు నారపిన్ని సుబ్బలక్ష్మి ఇంట్లోకి అక్రమంగా చొరబడి దుర్భాషలాడి, బెదిరించినట్లు సుబ్బలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కౌంటర్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అచ్యుతాపురం - అనకాపల్లి రోడ్డు మరమ్మతులు చేయాలి

విశాలాంధ్ర - అచ్యుతాపురం: శిథిలమైన అచ్యుతాపురం నుండి అనకాపల్లి రోడ్డు మరమ్మతులు చేపట్టి శాశ్వత రోడ్డు వేయాలని సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జి.కోటేశ్వరావు మాట్లాడుతూ అచ్యుతాపురం నుండి అనకాపల్లి రోడ్‌లో సెజ్, ఎన్ఏఓబి, ఫార్మా, బ్రాండ్ వంటి పరిశ్రమలకు నిత్యం వందలాది వాహనాలు ప్రయాణాలు సాగిస్తాయని, ఈ రోడ్డు పాడైపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఆర్.రాము, సీనియర్ నాయకులు కర్రి అప్పారావు, కే రాము సదాశివరావు, ఎస్.కన్నీనాయుడు, మండల నాయకులు బాబురావు, కె.సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ల్యాబ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - పద్మనాభం: మండలంలోని రేవిడి గ్రామ పంచాయతీ పరిధి ఆర్.వి. పురం జిల్లా పరిషత్ పాఠశాలలో సైన్స్ ల్యాబ్ భవన నిర్మాణానికి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఎస్.గిరిబాబు బుధవారం శంకుస్థాపన చేశారు. సర్వ శిక్ష అభియాన్ రూ. 15.80 లక్షల రూపాయల నిధులతో ఈ భవన నిర్మాణాన్ని చేపడతామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యా రంగానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు కే.లక్ష్మణరావు, రేవిడి ఎంపీటీసీ సభ్యులు ఎస్.సూరప్పుడు, వైసిపి నాయకులు ఎం.అప్పారావు, స్కూల్ కమిటీ చైర్మన్ రామస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.శంకర్రావు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళుతున్న ఎంపీడీఓకి ఘన సత్కారం

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం ఎంపీడీవో అడపా లవరాజు విజయనగరం జిల్లాకు బదిలీ కావడంతో మండలంలో పలువురు నాయకులు ఎంపీడీవో కార్యాలయం నందు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు విచ్చేసి సత్కరించారు. ఉత్తమ అధికారిగా అనేక సవాళ్లను ఎదుర్కొని మండలంలో పనులను విజయవంతంగా పూర్తి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, జెడ్పీటీసీ కోరాడ వెంకటప్పారావు, ఎంపీపీ శారద ప్రియాంక, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరావు, వైస్ ఎంపీపీలు పాండ్రంకి శ్రీను, బొట్ట రామకృష్ణ, మణికుమార్ నాయుడు, పాండ్రంకి అప్పారావు, రౌతు వెంకట్రావు, చందక లక్ష్మి, కోరాడ మునలి నాయుడు, సర్పంచులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైగా విభూషణరావు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - యస్.రాయవరం: ఎస్.రాయవరం ఎస్సైగా ఎ.విభూషణరావు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ పొన్నాడ ప్రసాద్‌రావుకు మునగపాక ఎస్సైగా బదిలీ చేయడం జరిగింది. దీంతో ఆ స్థానంలో నక్కపల్లి ఎస్సైగా పనిచేస్తున్న విభూషణరావును నియమించడం జరిగింది. బుధవారం ఉదయం ఎస్.రాయవరం పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించి సిబ్బందిని పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రత పరిరక్షణ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికల సంబంధించి గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు.

నేరాల నియంత్రణలో పోలీస్ డాగ్స్ కీలక పాత్ర

విశాలాంధ్ర - నర్సీపట్నం: నేరాల నివారణకు పోలీస్ డాగ్స్ పాత్ర ఎంతో కీలకమైందని అనకాపల్లి జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ తెలిపారు. నర్సీపట్నం ఏఎస్పీ కార్యాలయంలో కెన్నెల్ కెనాల్ (డాగ్స్ స్క్వాడ్)ను బుధవారం జిల్లా ఎస్పీ మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ డాగ్స్ సమర్పించిన గౌరవ వందనాన్ని ఎస్పీ స్వీకరించారు. నేరాల నివారణకు పోలీస్ డాగ్స్ కీలక పాత్ర పోషిస్తాయని ఆయన తెలిపారు. జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మినిస్ట్రేషన్ విజయ భాస్కర్, నర్సీపట్నం ఏఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, క్రైమ్ అడిషనల్ ఎస్పీ సత్యనారాయణరావు, నర్సీపట్నం టౌన్, రూరల్ సీఐలు సమ్మి గణేష్, హరి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక హంగులతో సీతమ్మధార తహశీల్దార్ కార్యాలయం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సమకూర్చిన నిధులు, దాతలు అందించిన ఆర్థిక సహాయంతో ఆధునిక హంగులతో తీర్చిదిద్దిన సీతమ్మధార తహశీల్దార్ కార్యాలయ భవనాన్ని జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లి ఖర్జున బుధవారం ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీతమ్మధార తహశీల్దార్ కార్యాలయ ఆధునికీకరణ పనులు చేపడతామని స్థానిక అధికారులు తెలిపిన వెంటనే రూ.5 లక్షలు మంజూరు చేశామని గుర్తు చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమష్టి కృషితోనే అభివృద్ధి ఫలాలు సాధ్యమవుతాయని, ఇందుకు గతంలో ప్రారంభించుకున్న గాజువాక, ప్రస్తుత సీతమ్మధార తహశీల్దార్ కార్యాలయాలే ఉదాహరణలని పేర్కొన్నారు. స్థానిక తహశీల్దార్ రమణయ్య, ఇతర రెవెన్యూ అధికారులు, దాతలు తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న హుండీ ఆదాయం రూ.2.24కోట్లు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి వారి హుండీ ఆదాయం రూ.2,24,90,276/- లభించింది. భక్తులు స్వామివారికి ముడుపులు, మొక్కుబడులుగా హుండీలో బంగారం 000-143.900 గ్రాములు మిల్లి గ్రాములు, వెండి 14 కేజీల 015 గ్రాములు సమర్పించినట్లు కార్యనిర్వహణాధికారి శ్రీనివాసమూర్తి తెలిపారు. స్వామివారిని ఇండియన్ క్రికెటర్ కులదీప్ యాదవ్ బృందం, జస్టిస్ సివి నాగార్జున రెడ్డి, చైర్మన్ ఏపీ ఈఆర్‌సీ, మెంబర్స్ రాసింగ్, రాజగోపాల్ రెడ్డి, ఐఆర్ఎస్ ఏవిఐ సూర్య ప్రకాష్, డైరెక్టర్ ఏపీ ఈపీడీసీఎల్, ఆంధ్రప్రదేశ్ హానర్ బుల్ ఎండోమెంట్ ట్రిబ్యునల్ జడ్జ్ హరినాథ్ తదితరులు దర్శించుకున్నారు.

ఖాతాదారుల సేవలో వీసీబీ ముందంజ

విశాలాంధ్ర - పెదగంట్యాడ: గాజువాకలో విశాఖపట్నం కో - ఆపరేటివ్ బ్యాంకు కమిటీ సభ్యుల సమావేశం మంగళవారం గాజువాక శాఖలో జరిగింది. ఈ సమావేశంలో బ్యాంకు డైరెక్టర్ ఏజే స్టాలిన్ మాట్లాడుతూ ఖాతాదారులకు గాజువాక శాఖ, సిబ్బంది విస్తృత సేవలు అందిస్తున్నారని అభినందించారు. డిపాజిట్స్, రుణాలు, బంగారంపై తక్కువ వడ్డీకి నగదు, గృహ, వాహన రుణాల్లో గాజువాక బ్రాంచ్ ముందంజలో ఉందన్నారు. ఇప్పటి వరకు 15788 కోట్ల రూపాయల టర్నోవర్ సాధించిందన్నారు. ఈ సమావేశంలో జి.జనార్ధనరావు, పిఎస్ ప్రకాశ్, కె.శ్రీనివాస్, యల్లేటి శ్రీనివాసరావు, టి.సాంబమూర్తి, అబ్దుల్ ఖాదర్, టి.శ్రీరామమూర్తి, జీలకర్ర గోవిందరావు, సత్యనందం, ఎస్‌వి సుబ్బారావు, అప్పన శ్రీలక్ష్మి, కల్పన, నూకరత్నం, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మిలాన్‌కు బీచ్ తీర ప్రాంతాన్ని సుందరీకరించండి

జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ నగరంలో మిలాన్-2024 నిర్వహిస్తున్న సందర్భంగా బీచ్ తీర ప్రాంతాన్ని సుందరీకరించాలని జీవీఎంసీ కమిషనర్ సిఎం. సాయికాంత్ వర్మ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన మిలాన్ 2024 కార్యక్రమాలు ఫిబ్రవరి 19 నుండి 27 వరకు ఆర్.కె.బీచ్‌లో విశ్వప్రియ ఫంక్షన్ హాల్ ఎదురుగా జరగనున్నందున ఆ ప్రాంతాన్ని నేవల్ అధికారులు కెప్టెన్ దివాకర్, నేవల్ కోస్టల్ బ్యాటరీ ఆఫీసర్ ఇన్ఛార్జ్ మనోజ్ కుమార్‌లతో కలిసి పరిశీలించడంతోపాటు మిలాన్ కార్యక్రమం వివరాలను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆర్.కె.బీచ్ రోడ్డులో అవసరమైన చోట్ల రోడ్డు మరమ్మతులు, గోడలకు పెయింటింగు, ఎలక్ట్రికల్ స్తంభాలకు తుప్పును తొలగించి ఆకర్షణమైన పెయింటింగ్ వేయించాలని అన్నారు. అనంతరం ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి 15 రోజుల్లోగా అన్ని పనులను పూర్తి చేసి, అందంగా తీర్చిదిద్ది అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణ రాజు, కెవిఎన్ రవి, అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసిరావు, జోనల్ కమిషనర్లు విజయలక్ష్మి, శివప్రసాద్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్లు సంతోష్, రత్నాకర్ రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వినయ్ కుమార్, ఏఎంఓహెచ్ డాక్టర్ రాజేష్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - చింతపల్లి: వాస్తవాలు ప్రచురించడంలో, క్యాలెండర్ రూపకల్పనలో విశాలాంధ్ర దినపత్రికకు సాటి లేదని గిరిజన సంక్షేమ శాఖ డీఈ చాణిక్య, ఏఈ రఘు అన్నారు. విశాలాంధ్ర 2024 క్యాలెండర్‌ను స్థానిక పాత్రికేయుడు షేక్ ఖాసిం వలితో కలసి బుధవారం వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1952లో స్థాపించబడిన విశాలాంధ్ర దినపత్రిక విజయవాడ కేంద్రంగా విడుదల అయ్యేదన్నారు. ఆ రోజుల్లో ఆ పత్రికకు ఎంతో ఆదరణ ఉండేదన్నారు. రెండు, మూడు రోజులైనా ఆ పత్రిక కోసం వేచి చూసే పత్రికా ప్రియులు ఉండేవారన్నారు. సీపీఐ చేసిన ఎన్నో ఉద్యమాలను విశాలాంధ్ర దినపత్రిక ద్వారానే తెలుసుకునే వాళ్ళమన్నారు. నాటినుండి నేటి వరకు ఆ పత్రికకు ఏ మాత్రం ఆదరణ తగ్గలేదన్నారు.

చేసిన పనులకు బిల్లులు చెల్లించండి

విశాలాంధ్ర - పాయకరావుపేట: గ్రామాల్లో ప్రభుత్వ భవనాలు చేపట్టిన నిర్మాణాలకు బిల్లులు చెల్లించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పలువురు సభ్యులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శ్రీ శక్తి భవనంలో జరిగింది. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ గ్రామాల్లో ఆర్.బి.కె., వెల్‌నెస్ సెంటర్లు, సచివాలయాలు నిర్మాణాలు చేపట్టామని, భవనాలను అధికారులకు అప్పగించి నాలుగు నెలలు దాటుతున్నా బిల్లులు చెల్లింపులు జరగలేదని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. కాబిల్లు చెల్లింపు జరిగితేనే మరో బిల్లు పెట్టాలని ఆంక్షలు విధిస్తున్నారని సభ్యులు వాపోయారు. సుమారు రూ.75 లక్షల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, మరో రూ.35 లక్షలు పనులు జరిగి బిల్లులు అధికారులు పెట్టవలసి ఉందని సభ్యులు తెలిపారు. అప్పులు చేసి నిర్మాణాలు చేపట్టామని, సకాలంలో బిల్లులు చెల్లించకపోతే మిగిలిన పనులు చేయడం కష్టంగా ఉందని తెలిపారు. ఎన్నికల కోడ్ వస్తే చెల్లింపులు జరగాల్సిన బిల్లులు అన్ని పెండింగ్‌లో ఉండిపోతాయని సభ్యులు వాపోయారు. సాగునీటి కాలువల మరమ్మతులు లేకపోవడం వలన సాగు నీరు వృథాగా సముద్రంలోకి పోతుందని సభ్యులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఇరిగేషన్ ఏఈ మాట్లాడుతూ సుమారు రూ.100 కోట్లతో మరమ్మతులు, కొత్త పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపి రెండేళ్లు కావస్తుందని, నిధులు మంజూరు చేయకపోవడం వలన పనులు చేయలేకపోతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీ ఐసరపు పార్వతి, జెడ్పీటీసీ లంక సూర్యనారాయణ, వైస్ ఎంపీపీ ధనిశెట్టి మాధవి, ఈవోపీఆర్డీ చంద్రశేఖర్, కో ఆప్షన్ సభ్యులు కాదా రామకృష్ణ, ఎంపీటీసీలు, సర్పంచులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

జీసీసీ ఆధ్వర్యంలో గ్యాస్ కనెక్షన్లు పంపిణీ

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండలంలో గల గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో గిరిజన రైతులకు ఉచిత గ్యాస్ కనెక్షన్లను అరకు నియోజకవర్గ ఎమ్మెల్యే శెట్టి పాల్గుణ పంపిణీ చేశారు. మండలంలో 1144 గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, ఎంపీడీఓ కిరణ్ కుమార్, జీసీసీ మేనేజర్ హేమా మోహన్, గొడౌన్ సూపరింటెండెంట్ కుమారస్వామి, జోలాపుట్ ఎంపీటీసీ కమల, సర్పంచ్ నీలకంఠ, సుజనకోట సర్పంచ్ రమేష్, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, పెదగూడ నియోజకవర్గ ఎంపీటీసీ తమర్ల గణపతి, సర్పంచ్ బాబూరావు, మండల పార్టీ అధ్యక్షుడు పాంగి మల్లికార్జునరావు, వైసీపీ జిల్లా కార్యదర్శి జగబంధు, జయదేవ్, పెదగూడ నియోజకవర్గ కో కన్వీనర్ కూడా దాసు, మండల కన్వీనర్ గొల్లూరి సన్యాసిరావు, వైసిపి కార్యకర్తలు తిరుపతిరావు, అర్జున్, రాంప్రసాద్, జనం తిరుపతి, పద్మారావు, సీనియర్ నాయకులు గాసిరావు, కూడా మప్పిలింగం పాల్గొన్నారు.

కాలుష్య రహిత జిల్లాగా అనకాపల్లి: కలెక్టర్



విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జిల్లాలో ఎటువంటి కాలుష్యాలు లేకుండా చర్యలు చేపట్టి అనకాపల్లి జిల్లాను కాలుష్య రహిత జిల్లాగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పర్యావరణ ప్రణాళికపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఘన, ద్రవ, విద్యుత్ సాంకేతిక వ్యర్థాలు ఈ వేస్టులలోపాటు ప్రమాదకర వ్యర్థాల నిర్వహణకు తగిన ప్రణాళికలు రూపొందించాలన్నారు. నీరు, ధ్వని కాలుష్యాలు సైతం మోతాదు దాటకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాలుష్యాన్ని తగ్గించే లేదా పారద్రోలే మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు పారిశ్రామిక ప్రాంతంలోనే కాకుండా అన్ని పట్టణాలు, గ్రామాల్లో చేపట్టాలన్నారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ మార్గదర్శకాలు అనుసరించి ప్రణాళిక ఉండాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో ఉన్న అనకాపల్లి జోనల్ జీవీఎంసీ ఎలమంచిలి నర్సీపట్నం పురపాలక సంఘంలో సమీకరించిన 450 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను జిందాల్ ప్లాంట్‌కు అదేవిధంగా గ్రామాలలో వ్యర్థాలను కూడా సేకరించి పంపించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి జిఎం శ్రీధర్, జీవీఎంసీ జోనల్ కమిషనర్ ఎస్.వెంకటరమణ, డీఎంహెచ్ఓ డాక్టర్ ఎ.హేమంత్, జిల్లా నీటిపారుదల ఈఈ ఓ.త్రినాథం, పరవాడ డీ.ఎస్.పి సత్యనారాయణ, పంచాయతీ రాజ్ ఈఈ వీరు నాయుడు, ఏపీఐఐసీ డిప్యూటీ జెడ్ ఎంపీ కిషోర్, డిపిఓ ఆర్.శిరీష రాణి, డీఎస్ఓ కేవీ ఎల్ఎన్ మూర్తి, డిఇఓ జి.లక్ష్మణ్, డి.ఎస్.పి ఏడి మైన్స్ టి.సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



విశాలాంధ్ర - మల్కాపురం: నక్కవానిపాలెం వైసీపీ కార్యాలయం ఎదురుగా మైదానంలో బుధవారం వైసీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో జగనన్న ప్రభుత్వం డ్వాక్రా సంఘాల అక్క చెల్లెమ్మలకు అందిస్తున్న వైఎస్సార్ ఆసరా నాలుగవ విడత కార్యక్రమం నిర్వహించారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్, వైసీపీ పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు ఎస్.ఎ.రెహమాన్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలోని ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారిణికి అభినందన

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్రవిశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల విద్యార్థిని కె.శ్రీ వర్షితను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అభినందించారు. ఇటీవల జరిగిన ఖేలో ఇండియా పోటీలలో బాక్సింగ్ విభాగంలో 45-48 కేజీల విభాగంలో ఆమె కాంస్య పతకం సాధించింది. శ్రీ చాణక్య డిగ్రీ కళాశాలలో బిబిఏ చదువుతున్న ఈ మె క్రీడాకారిణిగా జాతీయ స్థాయిలో రాణించడం పట్ల వీసీ ప్రసాద రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME
I Battula Swathi, W/o. Satish (old name) present KURMA SWATHI, D/o. Kurma Appalaraju (new name) D.No: 29-2-35, Flat No. 303, Amaravthi Plaza, Visakhapatnam - 530 020. I have changed my name and hereafter my name is known as KURMA SWATHI, D/o. Kurma Appalaraju.

విశాలాంధ్ర
➡ విశాఖపట్నం
➡ అనకాపల్లి
➡ అల్లూరి సీతారామరాజు

గురువారం 1, ఫిబ్రవరి, 2024

పదవీ విరమణ పొందిన పోలీసులకు సన్మానం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: పదవీ విరమణ పొందిన బి.ఆదినారాయణ రెడ్డి (ఎస్సై ఎస్.బి), పి.వి.రమణమూర్తి, (హెడ్ కానిస్టేబుల్, ఎస్.బి)లను జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన అధికారులు ఎస్సై 44, హెచ్‌సి 33 సంవత్సరాలు సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖలో నీతి, నిబద్ధత, అంకితభావంతో విధులు నిర్వర్తించినందుకు పోలీసు శాఖ తరపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. సుదీర్ఘ కాలం పాటు సేవలందించుటకు సహాయ సహకారాలు అందించిన వారి సతీమణికి ఇతర కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ తరువాత జీవితాన్ని ఆర్థిక క్రమశిక్షణతో, కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉంటూ ఆయురారోగ్యాలతో ఆహ్లాదకరంగా గడపాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు బి.విజయభాస్కర్, పి.సత్యనారాయణ రావు, డీఎస్పీ పీ.నాగేశ్వరరావు, ఏ.ఓ శ్రీమతి బి.శారద, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, రామకృష్ణారావు, సతీష్, వెంకట్రావు, ఇతర అధికారులు సిబ్బంది పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్ మాస్టర్ సేవలు ప్రసంశనీయం

విశాలాంధ్ర - దేవీపట్నం: పదవీవిరమణ చేస్తున్న బిఎస్ ప్రసాద్ మాస్టర్ సేవలు ప్రసంశనీయమని పలువురు కొనియాడారు. దేవీపట్నం మండలం కొత్తవీధి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సైన్స్ మాస్టర్‌గా పనిచేస్తున్న బిఎస్ ఆర్ ప్రసాద్‌ను పలువురు దుశ్శాలువతో సన్మానించారు. ఆయన ఇదే పాఠశాలలో గతంలో పది సంవత్సరాలు ప్రధానోపాధ్యాయులుగా సేవలందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కందుల బాబ్జీ, తుర్రం జగదీశ్ దొర, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో గుజరాతీ ఫుడ్ ఫెస్టివల్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్రప్రదేశ్‌లో అతి పెద్ద నగరంగా గుర్తించబడిన విశాఖపట్నంలోని భోజన ప్రియులను ఆకట్టుకుంటూ గుజరాతీ ఫుడ్ ఫెస్టివల్ గుజరాత్ టూరిజం నిర్వహించింది. ఈ ఫెస్టివల్‌లో ప్రామాణికమైన గుజరాతీ వంటకాలను నగర వాసులు ఆస్వాదించారు. హెూటల్ నోవాటెల్ విశాఖపట్నం వరుణ్ బీచ్ వద్ద నిర్వ హించిన ఈ ఫుడ్ ఫెస్టివల్ గుజరాత్ యొక్క మహెూన్నత పాక శాస్త్ర వారసత్వంలోకి అతిథులను తీసుకువెళ్లింది. అసలైన గుజరాతీ వంటకాల రుచిని అందించింది. గుజరాతీ ఆహార సంస్కృతిని ప్రతిబింబించే రీతిలో ఆకట్టుకునే ప్రదర్శనలతో హెూటల్‌ను అలంకరించారు. మినీ హండ్వో, పత్రా, ఖాండ్వీ, ఢోక్లా, ఖమాన్, ఫుల్‌వాడి, బటాటా వాడా మరియు మెథినా గోటా వంటి సాంప్రదాయ గుజరాతీ స్నాక్స్‌ని అందించడంతో ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభమైంది.

ఎన్నాళ్లీ డోలి కష్టాలు

విశాలాంధ్ర - అనంతగిరి: మన్యంలోని గర్భిణీలకు, రోగులకు డోలి కష్టాలు తప్పడం లేదు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం మారుమూల గిరిజన గ్రామాలలో నెలకు రెండు మూడు సార్లు గర్భిణీల డోలికష్టాలు ఎదురవుతున్నాయి. కనీస రోడ్డు సౌకర్యాలు లేకపోవడంతోనే రోగులకు సమయంలో అంబులెన్సు చేరలేని పరిస్థితి ఉంది. పెద్దకోట పంచాయతీ పరిధి సిదుగులపాడు గ్రామానికి చెందిన జన్ని, కుమారి (19) పురిటి నొప్పులు రావడంతో మంగళవారం ఉదయం దుప్పటి సహాయంతో డోలి కట్టి కొండల మధ్య నుండి రెండు కిలోమీటర్‌ల దూరం మెయిన్ రోడ్డుకు తరలించారు. అక్కడ నుండి వైద్యం కోసం అనకాపల్లి జిల్లా కె.కోటపాడు ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ ద్వారా తరలించారు. అయితే ఇదే నెలలో 20వ తేదీన పిన్నకోట పంచాయతీ పరిధి రాసకిలం గ్రామానికి చెందిన సుకురు బాబురావు 19 సం. అలాగే ఈనెల 22వ తేదీన అదే గ్రామానికి చెందిన సూకూరు, చిన్నాలమ్మ గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులు మెరుగైన వైద్య సేవల కోసం ఆసుపత్రులకు తరలించవలసిన పరిస్థితి చోటు చేసుకుంటూనే ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆ యొక్క గ్రామాలకు అవసరమైన రోడ్డు మార్గ సౌకర్యాలు కల్పించాలని ఆయా మారుమూల గిరిజన ప్రజలు కోరుతున్నారు.

కామయ్యపేట రహదారికి మోక్షం

విశాలాంధ్ర - హుకుంపేట: ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతం కామయ్యపేట పరిసర ప్రాంతాల ప్రజలకు రహదారి మోక్షం లభించిందని సర్పంచ్ పాంగి బేసు, ఎంపిటీసీ కొర్ర నాగరాజు అన్నారు. బుధవారం మండలంలోని ఆంధ్రా-ఒడిశా సరి హద్దు ప్రాంత ప్రధాన రహదారి కామయ్యపేట రోడ్డు పిఐయు (ప్రాజేక్టు ఇంప్లిమేంటేషన్ యునిట్) నిధులతో మంజూరైన బీటి రోడ్డు నిర్మాణానికి వారు కొబ్బరికాయ కొట్టి సంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గ్రామలభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. హుకుంపేట నుంచి కామయ్యపేట వరకు రోడ్డు మంజు రైనప్పటికి గత నెందు నెలల కిందట మట్టుజోరు వరకు పీఆర్ నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టారని,ఇప్పుడు కామయ్యపేట నుంచి 4కిలోమీటర్ల మేరా తీగలవలస గ్రామం వరకు రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు వారు తెలిపారు. గతంలో రోడ్డు గుంతల మయంగా మారి దారు ణంగా ఉండే దని ఇప్పుడు రోడ్డు నిర్మాణంతో తమ ప్రాంతంలో మోక్షం లభించ నుందని అన్నారు.ఈకార్య క్రమంలో పంచాయితీ ప్రజలు పాల్గొన్నారు.

నక్కపల్లి సిఐగా విజయ్‌కుమార్

విశాలాంధ్ర - నక్కపల్లి: నక్కపల్లి పోలీస్ స్టేషన్‌కు నక్కపల్లి సిఐ అంబటి విజయ్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎ.విభీషణరావు బదిలీపై వెళ్లారు. ఇటీవల నక్కపల్లి సబ్ స్టేషన్ నక్కపల్లి సర్కిల్ పోలీస్ స్టేషన్ అప్‌గ్రేడ్ అయింది. ఈ మేరకు నక్కపల్లి సిఐ విజయ్‌కుమార్ బాధ్యత తీసుకున్నారు. ఆయన సిబ్బంది మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో జాతీయ రహదారి ప్రమాదాలు నివారణకు చర్యలు తీసుకొంటామని అన్నారు.

సచివాలయాల భవనాలు, ఆర్బీకేలు ప్రారంభం

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: బుచ్చయ్యపేట మ ండలంలో చోడవరం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ చేతులమీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా నిర్మించిన పెద్ద మదిన, ఆర్.శివరాంపురం, మల్లం, పెదపూడి అగ్రహారం గ్రామాలలో నూతన సచివాలయ భవనాలతోపాటు రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ధర్మ శ్రీ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరొక సారి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దాకా వరపు నాగేశ్వరి దేవి, జడ్పిటిసి దొండా రాంబాబు, విశాఖ డైరీ డైరెక్టర్ సత్యనారాయణ, రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కొలిమల అచ్చం నాయుడు, మండల వైయ స్సార్ పార్టీ అధ్యక్షులు జోగా కొండబాబు, ఎంపిటిసి గోకివాడ రాము, భవాని, పెదపూడి అగ్రహారం సర్పంచ్ ఇందల కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ నైదాన రాజు పాల్గొన్నారు.

కంబాల జోగులు పర్యటనకు ఏర్పాట్లు

విశాలాంధ్ర - పాయకరావుపేట: వైసిపి ఇన్‌చార్జిగా నియమితులైన రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు పాయకరావుపేట మండలంలో పర్యటించేందుకు ఆ పార్టీ నాయకులతో చర్చలు జరిపారు. పాయకరావుపేట మండలంలో గ్రామాలను సందర్శించి, ఆయా గ్రామాల్లో ఉన్న పార్టీ నాయకులను, కార్యకర్తలను పరిచయ కార్యక్రమం చేసుకునేందుకు నాయకులతో చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా వ్యవసాయ సలహా మం డలి చైర్మన్, పార్టీ మండల అధ్యక్షులు చిక్కాల రామారావు, జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయి బాబా, ధనిశెట్టి బాబురావు, జడ్పిటిసి లంక సూర్యనారాయణ, దేవవరపు సూర్య చక్రం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు, ఇసరపు తాతారావు, జగతా శ్రీను, కంబాల సందీప్, వంగలపూడి రామారావు, పల్యాల లచ్చబాబు, కొంకిపూడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికీ ఆరోగ్యం

విశాలాంధ్ర - పెందుర్తి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో రాష్ట్రంలో ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని జీవీఎంసీ 97వ వార్డు వైసీపీ అధ్యక్షుడు మెంట్ మహేష్ అన్నారు. బుధవారం 508 సచివాలయంకు సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాన్ని ఘంటసాల కళా మందిర్ పార్క్‌లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాల ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుతుం దన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులకు వచ్చిన వారికి ప్రభుత్వం ఉచితంగా వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన వారికి మందులను పంపిణీ చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ వార్డు స్పెషల్ ఆఫీసర్ జీవీఎంసీ సివో, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాంబ, దామోదర్, దయానంద్ స్వామి, సందీప్, రమణ మూర్తి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



చెరువు కబ్జాపై స్పందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్‌ని ఆనుకొని ఉన్నటువంటి చెరువుకు కబ్జాపై మంగళవారం జనసేన పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలపైన చోడవరం శాసనసభ్యులు ప్రభుత్వవిప్ కరణం ధర్మశ్రీ బుధవారం విలేకరుల సమావేశంలో స్పందించారు. ఈ స్థలం ఆర్టీసీ కాంప్లెక్స్‌కి సంబంధించిన సుమారు ఎకరా 32 సెంట్లు విస్తీర్ణాన్ని కబ్జా చేసినట్లు స్థానిక జనసేన పార్టీ నాయకులు చేసిన ఆరోపణలపై చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా పరువు నష్ట దావా వేస్తామన్నారు.

సైన్సు ఎగ్జిబిషన్ బ్రోచర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - గాజువాక సిటీ: చట్టివానిపాలెం భాస్కర్ విద్యా నికేతన్ పాఠశాలలో ఫిబ్రవరి 5వ తేదీ సోమవారం పాఠశాల విద్యార్థులచే వినూత్న సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు పాఠశాల డైరెక్టర్ పాలవలస భాస్కరరావు తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను బుధవారం జిల్లా విద్యా శాఖాధికారి యల్.చంద్రకళ వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ నందు పాఠశాల విద్యార్థులచే నూతన ప్రాజెక్ట్, మాథ్స్ పజిల్స్, పురాతన స్టాంపులు, నాణేలు కూడా ప్రదర్శించనున్నామని కావునా ఈ ఎగ్జిబిషన్‌ను గాజువాక ప్రాంతంలో ఉన్న అన్ని ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు విచ్చేసి తిలకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిప్సా సలహాదారు జగ్గారావు, కార్యదర్శి శ్రీనివాస్, మురలిసుందర్, మౌళి, నాయుడు, సత్యనారాయణ, కుర్మారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పంపిణీ వ్యవస్థలో అవకతవకలపై ఫిర్యాదు చేయండి

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: ప్రజా పంపిణీ వ్యవస్థపై ఫిర్యాదులకు సబ్ కలెక్టర్ కార్యా లయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు పాడేరు డివిజన్ సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పాడేరు డివిజన్ పరిధిలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిర్వహిస్తున్న బియ్యం పంపిణీ, ఇతర రేషన్ సరుకుల సరఫరాలో ఎటువంటి అవకతవకలు జరిగినా, సక్రమంగా పంపిణీ జరగకపోయినా, బియ్యం పక్క దారి పట్టినా, ఇతర సమస్యలపై ఫిర్యాదులు చేయవచ్చని, తగు సలహాలు సూచనలు ఇవ్వ వచ్చని ఆమె తెలిపారు. ఫిర్యదులకు 94409 33450 నంబరుకు ఫోన్ ద్వారాగాని, వాట్స్ యాప్ సందేశం ద్వారా గాని ఫిర్యాదు చేయవ చ్చన్నారు. ఫిర్యాదుదారులు పూర్తీ వివరాలు, ఫోన్ నంబరు తెలియజేయాలని ఆమె సూచించారు.

వరద బాధిత కుటుంబానికి జమాల్ ఖాన్ చేయూత

విశాలాంధ్ర - కూనవరం: 2022 సంవత్సరంలో సంభవించిన వరదలకు కూన వరానికి చెందిన చందుకర్ జయ కుటుంబానికి చెందిన ఇళ్లు వరదలకు కొట్టుకుపోగా రెండు సంవత్సరాల నుండి ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గ్రామస్తులు ఈ విషయాన్ని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ దృష్టికి తీసుకువెళ్లారు. బుధవారం సిమెంట్ రేకులు ఇనుప పైపులు మొత్తం 35 వేల రూపాయల విలువచేసే ఇంటి సామాగ్రితో పాటు 30 వేల రూపాయలు నగదును చందు కర్ జయ, వితంతు అయిన రాంబాయికి అంద జేశారు. అదేవిధంగా బాధిత కుటుంబానికి ఆశ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి సయ్యద్ సుభాని పదివేల రూపాయల నగదు తో పాటు బట్టలను కూడా అందజేశారు. ఎస్‌కే మీరా అనే క్యాన్సర్ బాధితునికి ఐదువేల రూపాయల నగదును జమాల్ ఖాన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కూనవరం ముస్లిం పెద్దలు సూఫీ. హఫీజ్. షఫీ ఉల్లా. సద్దాం హుస్సేన్. విఆర్ పురం కు చెందిన సరఫరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఏయూ తెలుగు విభాగంలో మాలతీ చందూర్‌పై జాతీయ సదస్సు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వ కళాపరిషత్ తెలుగు విభాగం ఆధ్వర్యంలో డా మాలతీ చందూర్ జీవితం సాహిత్యంపై జాతీయ సదస్సు నిర్వహించారు. ముందుగా అతిథులు మాలతీ చందూర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన ప్రారంభసభకు తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఆంధ్ర విశ్వకళాపరిషత్ వైస్ ఛాన్సలర్ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యా ర్థులు ఆశావహ దృక్పథంతో ఒక లక్ష్యాన్ని నిర్దేశిం చుకోవాలన్నారు. అందుకు ఎందరికో స్ఫూర్తి దాయకమై మాలతీ చందూర్ లాంటి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విశిష్ట అతిథి ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహారావు మాట్లాడుతూ తరాలు మారినా తరగని ఆస్తిగా సాహిత్యాన్ని అందించారని ఆ స్ఫూర్తితో తెలుగు విద్యార్థులు రచనా రంగం వైపు ప్రయాణించి మంచి రచనలతో సమాజానికి ఉపయోగపడాలన్నారు. కార్యక్రమంలో మద్రాస్ విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య విస్తాలి శంకరరావు, ఆచార్య జి.యోహాన్ బాబు, సదస్సు సమన్వయ కర్త డా బూసి వెంకటస్వామి, డా అన్నంశెట్టి ఈశ్వరమ్మ, డా కట్టిపోగు రత్నశేఖర్, డా పెండ్యాల లావణ్య, డా ఆతుకూరి వెంకటేశ్వర్లు, నవ సాహితీ ఇంటర్నేషనల్ చెన్నై వ్యవస్థాపక అధ్యక్షులు డా సూర్యప్రకాష్, సమైక్య భారతి జాతీయ సమన్వయకర్త పి.కన్నయ్య, డా దామెర వెంకట సూర్యారావు, డా యం.సుబ్బారావు, కొప్పిశెట్టి కొసరాజు, గొంతు బాబ్జి, వేపాడ మమత, తానం రమారాణి, జి.లావణ్య, వై సంతోషి, పరిశోధక విద్యార్థులు, స్నాతకోత్తర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ విద్యుత్ బీసీ ఉద్యోగుల క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం (రిజిస్టర్ నెంబర్ 651/20) రాష్ట్ర అధ్యక్షులు పోలాకి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 18వ డైరీ, క్యాలెండర్‌ను ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి క్యాంపు కార్యాలయంలో చైర్మన్ జస్టిస్ సివి నాగార్జున రెడ్డి, ఏపీఈఆర్సి కమిషన్ సభ్యు లు ఠాకూర్ రామసింగు, పి.వెం కట రామిరెడ్డి చేతుల మీదుగా ఘనంగా ఏపిఈ ఆర్సి క్యాంప్ ఆఫీస్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఏపీ జెన్కో ఎండి, ఏపీట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ కేవీఎన్ చక్రధర్ బాబు, ఏపీఈపీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి, ఏపీసీపీడీసీఎల్, ఏపీఎస్పీ డీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కే.సంతోష్‌రావు, ఏపీట్రాన్స్కో డైరెక్టర్ ఏకెవి భాస్కర్, రాష్ట్ర అధ్యక్షులు పోలాకి శ్రీనివాసరావు, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కోసెట్టి అప్పారావు, రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ సనపల వెంకటరావు, ఏపీఈపీడీసీఎల్ కంపెనీ ప్రెసిడెంట్ కె సాయిబాబు, విశాఖపట్నం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి కృష్ణ, దాలినాయుడు , సతీష్, చిన్నమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సంసిధ్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఆలోచింపజేసిన సైన్స్ ఫెయిర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖపట్నం బీహెచ్ఈఎల్‌లోని సంసిధ్ ఇంటర్నేషనల్ స్కూల్లో గత మూడు రోజులపాటు జరిగిన కోరమాండల్ ఇంట్రా స్కూల్ సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ చిన్నారులను ఆలోచిం పజేసింది. విద్యార్థినీ విద్యార్థులు వినూత్న రీతిలో సూక్ష్మంగా రూపొందించిన వివిధ నమూనాలు, ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఎంతో ఉత్సాహంగా చిన్నారులు విభిన్న శ్రేణి ప్రాజెక్టుల ద్వారా తమ శాస్త్రీయ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని పెంపొందించ డంతోపాటు సైన్స్ ఆవిష్కరణ పట్ల వారిలో సరికొత్త అభిరుచిని పెంపొందించడానికి ఈ కార్యక్రమం వేదికగా మారింది. సంపూర్ణ విద్యతో పాటు సైన్స్ టెక్నాలజీ రంగాలను అన్వేషిం చడానికి విద్యార్థులను ప్రోత్సహించడంలో ఈ స్కూలు అగ్రస్థానంలో నిలుస్తుంది. స్కూలు ప్రిన్సిపల్ జి.భారతి, వైస్ ప్రిన్సిపల్ ఆర్ఎస్ శెట్టి నేతృత్వంలో కోఆర్డినేటర్ ఎం శ్రీనివాసరావు, ఇతరుల సమన్వయకర్తలు పర్యవేక్షించారు.

ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకే చదును చేయిస్తున్నాం

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం పంచాయతీ పరిధిలో ఉన్న లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని మండల అధికారులను అభ్యర్థన మేరకే ఇళ్ల స్థలాలను చదును చేస్తున్నామని ఆనందపురం సర్పంచ్ చందక లక్ష్మి పేర్కొన్నారు. బుధవారం ఆనందపురం సచివాలయం వద్ద లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. సర్వేనెంబర్ 276 లో కొండ భాగాన్ని సుమారు 270 మందికి ఇళ్ల స్థలాలు అందించే ప్రక్రియలో భాగంగా చదును చేసి లబ్ధిదారులకి అందిద్దామనే ప్రక్రియలో భాగంగా, కొంతమంది నాయకులు అధికారులు నాయకులపై బురదజల్లే ప్రయత్నంగా జెసిబిలతో కొండను చదును చేస్తున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ఇదివరకు సుమారు పంచాయతీ పరిధిలో 330 మందికి ఇంటి పట్టాలు ఇచ్చి మరల మిగిలిన 270 మందికి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు లబ్ధిదారులకు అందించే విధంగా చేస్తున్న ప్రయత్నంలో కొంతమంది దురుద్దేశంతో అధికార నాయకులపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని స్థానిక నాయకులు వాపోతున్నారు. సంబంధిత అధికారులపై తప్పుడు ఆరోపణలు చేయడం తగదని సర్పంచ్ చందక లక్ష్మి అన్నారు. పంచాయతీ పరిధిలో పార్టీలకు అతీతంగా కులమత బేధం లేకుండా లబ్ధిదారులందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేస్తామన్నామన్నారు. ఈ సమావేశంలో మండల యూత్ ప్రెసిడెంట్ చందక అప్పలస్వామి, ఎంపీటీసీ కొట్టాడ రెడ్డి బాబు, వైస్ సర్పంచ్ బంటుబిల్లి రమణమ్మ, స్థానిక నాయకులు శినగం పెద్ద రామారావు, చిన్న రామారావు, కొట్టాడ రెడ్డి బాబు, వార్డ్ మెంబర్ కొట్టాడ లక్ష్మణ మూర్తి, మజ్జి అప్పలరాజు, కుప్ప రాజశేఖర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాముల తనిఖీ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: నగర పరిధిలోని చినగదిలి వద్ద గల ఈవీఎం గోదాములను జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీలో భాగంగా బుధవారం ఆయన గోదాములను సందర్శించి అక్కడ పరిస్థితిని నిశితంగా గమనించారు. వివిధ పార్టీల ప్రతినిధులతో కలిసి గోదాముల లోపల గల వీవీ ప్యాట్లను, ఇతర సామగ్రిని పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి సిబ్బందికి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వెంట వివిధ పార్టీల ప్రతినిధులు, భీమిలి ఆర్.డి.ఓ భాస్కర్ రెడ్డి, రూరల్ మండల తహశీల్దార్ రమణయ్య, ఎన్నికల విభాగం అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

భూహక్కు చట్టం ప్రజా వ్యతిరేక చర్య

విశాలాంధ్ర - పెదగంట్యాడ: భూహక్కు చట్టం ప్రజా వ్యతిరేక చర్య అని, ప్రజలంతా ఈ చట్టానికి వ్యతిరేకంగా పోరాడాలని విశాఖ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గాజువాక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాజువాక కోర్టు కాంప్లెక్స్ ముందు న్యాయవాదులు చేస్తున్న దీక్షా శిబిరాన్ని పల్లా శ్రీనివాసరావు బుధవారం సందర్శించి సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏపీ భూ హక్కు చట్టం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని, ఈ చట్టం ప్రజల ఆస్తులను హరించేదిగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక బార్ అసోసియేషన్ కార్యదర్శి బీవీఎం కృష్ణ, సీనియర్ న్యాయవాదులు వెన్నెల ఈశ్వర రావు, ఏ.వి.లెనిన్, ఎం.నరేంద్ర, సుధాకర్, జి.చిరంజీవి, బి.ప్రభాకర్ రావు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

జీవీఎంసీ అదనపు కమిషనర్‌గా కె.ఎస్.విశ్వనాథన్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖపట్నం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల బదిలీపై మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు అదనపు కమిషనర్‌గా విచ్చేసిన కె.ఎస్.విశ్వనాథన్ బుధవారం జీవీఎంసీ అదనపు కమిషనర్‌గా బాధ్యతలను స్వీకరించారు. జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు ఆయనకు స్వాగతం పలికి వారికి కేటాయించిన ఛాంబర్‌ను చూపించారు. అనంతరం విశ్వనాథన్ జీవీఎంసీ కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందించారు.

10న దళిత వాడ పంచాయతీ సాధన సంకల్ప సభ

విశాలాంధ్ర - పాయకరావుపేట: పాయకరావుపేటలో ఫిబ్రవరి 10వ తేదీన అంబేద్కర్ ఇండియా మిషన్ ఆధ్వర్యంలో దళిత వాడ పంచాయతీ సాధన సంకల్ప సభ నిర్వహి స్తున్నట్లు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బోడపాటి శ్రీను, ఇంజరపు సూరిబాబు తెలిపారు. ఈ మేరకు అంబేద్కర్ ఇండియా మిషన్ వ్యవస్థాపకులు డిజివి పీవీ సునీల్ కుమార్‌ని కలిసి ఆహ్వానం పలికినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి దళితవాడను ఒక పంచాయతీగా చేసి స్వపరిపాలన అందించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 10వ తేదీన జరిగే చలో పాయకరావుపేట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఎస్ఎస్‌డి 990 ఈవోను ఆవిష్కరించిన సామ్ సంగ్

విశాలాంధ్ర - విశాఖపట్నం: భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్ సంగ్ తన సరికొత్త ఎస్ఎస్‌డి 990 ఈవోను పరిచయం చేసింది. కంపెనీ యొక్క సాలిడ్ స్టేట్ డ్రైవ్‌ల శ్రేణికి సరికొత్త జోడింపు, మెరుగైన శక్తి సామర్థ్యంతో, ఎస్ఎస్‌డి 990 ఈవో గేమింగ్, పని, వీడియో / ఫోటో ఎడిటింగ్ వంటి రోజువారీ కంప్యూటింగ్ అనుభవాలను మెరుగుపరచడానికి రూపొందించబడిన శక్తి వంతమైన పనితీరును అందిస్తుంది. 5,000 ఎంబి/ఎస్ వరకు, 4,200 ఎంబి/ఎస్ వరకు సీక్వెన్షి యల్ రీడ్ / రైట్ వేగంతో అమర్చబడి, ఎన్ వి ఎం ఈ ఎస్ ఎస్ డి విభిన్న శ్రేణి వినియోగదారులకు ఆదర్శవంతమైన పరిష్కా రంగా భావిస్తున్నామని సామ్‌సంగ్ ఇండియా కన్స్యూమర్ ఎలక్ట్రా నిక్స్ ఎంటర్‌ప్రైజ్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ పునీత్ సేథి అన్నారు.

ఆరోగ్య అవగాహనా సదస్సు



విశాలాంధ్ర - మారేడుమిల్లి: మసీదోనియా చర్చ్ పాస్టర్ సామ్యూల్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మాసిదోనియా చర్చ్ ప్రాంగణంలో ఆరోగ్య అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల పీహెచ్‌సీ డాక్టర్ శిరీష పాల్గొన్నారు. కంటి వైద్య నిపుణులు శ్యాం కంటి జాగ్రత్తలను వివరించారు. ఈ కార్య క్రమంలో చర్చ్ పాస్టర్లు సేవభారతి, జిల్లా కోఆర్డినేటర్ నానాజీ తదితరులు పాల్గొన్నారు.

సామ్ సంగ్ బీకేసీ లైఫ్‌స్టైల్ ఎక్స్ పీరియన్స్ స్టోర్ ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ కంపెనీ అయిన సామ్ సంగ్ భారతదేశంలో తన మొద టి ఆన్‌లైన్-టు-ఆఫ్‌లైన్ లైఫ్‌స్టైల్ స్టోర్‌ను ముంబైలో రిటైల్, లీజర్, డైనింగ్‌లకు సంబంధించి ఇటీవలే ప్రారంభించబడిన అల్ట్రా-లగ్జరీ కేంద్రం జియో వరల్డ్ ప్లాజా మాల్‌లో ప్రారంభించింది. భారతదేశం పట్ల సంస్థ నిబద్ధతను ఇది బలపరుస్తుంది. 8,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న సామ్ సంగ్ బీకేసీ వ్యూహాత్మకంగా బాంద్రా కుర్లా కాంప్లె క్స్ జియో వరల్డ్ ప్లాజాలో నెలకొంది. క్యూరేటెడ్ అనుభవాలు, నిజ జీవిత దృశ్యాల ద్వా రా సామ్ సంగ్ ప్రముఖ ప్రీమియం ఉత్పత్తులను ప్రదర్శిస్తుంది.

డీఏసీవైపీ సలహా సంఘ సభ్యుడిగా ధర్మతేజ



విశాలాంధ్ర - రాంబిల్లి: జిల్లా యువజన కేంద్ర సలహా సంఘ సభ్యుడిగా రాంబిల్లి మండలం వాడ నర్సాపురం గ్రామానికి చెందిన సురాడా ధర్మతేజను నియమిస్తూ కేంద్ర యువజన క్రీడల మంత్రిత్వశాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు బుధవారం ధర్మతేజ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా జిల్లాలో గల గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో యువత క్రీడలతో పాటుగా అన్ని రంగాల్లో ప్రోత్సహించేందుకు నెహ్రూ యువ కేంద్ర సంఘతన్‌తో కలిసి కృషి చేస్తానన్నారు.

మతిస్థిమితం లేని మహిళ ఆత్మహత్య



విశాలాంధ్ర - హుకుంపేట: హుకుంపేట మండలం శోభకోట పంచాయతీ కాంగండువ గ్రామంలో బుధవారం మతిస్థిమితం లేని గిరిజన మహిళ ఆత్మహత్యకు పాల్ప డింది. గ్రామస్తుల అందించిన వివరాల ప్రకారం గేమ్మెల్లి లక్ష్మి(30) అనే గిరిజన మహిళ గత ఐదు నెలల నుండి మతిస్థిమితం సరిగ్గా లేక అప్పుడప్పుడు పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తూ గ్రామం చుట్టూ తిరిగేదని తెలిపారు. బుధవారం తన భర్త గేమ్మెల్లి వెంకటి తమకు కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన కొత్త ఇల్లు కొలతలు నిమిత్తం ప్రక్క స్థలంలో తీస్తుండగా ఈ లోపు తమ ఇంట్లో దూలానికి చున్నీతో ఉరి వేసుకుని వేలాడుతుండగా దీనిని గమనిం చిన గ్రామస్తులు వెళ్లి చూసేసరికి విగతా జీవిగా ఉంది. ఈ విషయం తెలుసుకున్న శోభకోట సర్పంచ్ శోభన, గ్రామస్తులు హుకుంపేట పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తము పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ కేసు నమోదు చేసి వివరాలను సేకరిస్తున్నారు.

క్రీడా స్ఫూర్తికి నిలయంగా షోటోకాన్ కరాటే అసోసియేషన్

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

విశాలాంధ్ర - భీమిలి : కరాటే, షాడో, కుంగ్ ఫూ వంటి క్రీడలు నేర్చుకోవడం ద్వారా యువత మానసిక ఉల్లాసానికి, వ్యక్తిగత భద్రతకు, ఉద్యోగ అవకాశాలకు నాంది పలుకుతాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. అసోసియేషన్ ఆఫ్ షాడో వారియర్స్ షోటోకాన్ కరాటే అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో చీఫ్ కోచ్ ఎమ్. వెంకట రమణ యాదవ్ సౌజన్యంతో గత 30 ఏళ్లుగా ఎంతో మంది విద్యార్థులను ఆణిముత్యాలుగా తయారు చేశారని గంటా నూకరాజు అన్నారు. కరాటేలో అత్యున్నత నైపుణ్యం సంపాదించిన విద్యార్థులకు ఎల్లో, గ్రీన్, బ్లాక్ బెల్ట్ లను ప్రధానం చేశారు. అందులో ఈ అసోసియేషన్ నుండి హాజరైన విద్యార్థులు ఎక్కువ ప్రతిభ కనబర్చారని చెప్పారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఏర్పాటు చేసిన అభినందనసభకు గంటా నూకరాజు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. గత 30 ఏళ్లుగా ఎంతో మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తూ, విశిష్ట సేవలు అందిస్తూ, ఎంతో మంది యువతకు కరాటే, షాడో లో నైపుణ్యం అందిస్తున్న వెంకటరమణ యాదవ్ సేవలు మరువలేనివని అన్నారు. ఇలాంటి శిక్షణ ద్వారా పిల్లలు మానసిక వత్తిడికి లోను కాకుండా ఉంటారని, ఏకాగ్రతతో చేసే పనిపై దృష్టి పెడతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇతర కోచ్ లు ఉమ్మిడి నర్సింగ రావు, సరవకోట శ్రీను, మరియు స్థానిక వైద్యులు డా. ముమ్మిడిశెట్టి ఆదిత్య, స్థానిక నాయకులు కొక్కిరి అప్పన్న పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ కాన్వాయ్ పై దాడి దుర్మార్గపు చర్య

యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేక్ షఫీ ఉల్లా

విశాలాంధ్ర - పెందుర్తి : దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం సాగిస్తున్న అరాచకాలు అక్రమాలపై ప్రజల్లో చైతన్యం నింపేందుకు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్రకు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ షఫీ ఉల్లా విమర్శించారు. ఈ క్రమంలోనే పశ్చిమబెంగాల్లో రాహుల్ గాంధీ కాన్వాయ్ పై గుర్తుతెలియని వ్యక్తులు రాళ్ల దాడి చేశారని ఆయన ఆరోపించారు. రాహుల్ యాత్రకు ప్రజల నుండి వస్తున్న భారీ స్పందన చూసి అధికార పక్ష నాయకులే ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి దాడులకు రాహుల్ గాంధీ భయపడరని స్పష్టం చేశారు. ఎన్ని కుట్రలు చేసినా జోడో న్యాయ యాత్ర పూర్తి చేసి తీరుతారని షఫీ పేర్కొన్నారు.

మడిపల్లిలో అవేర్నెస్ ప్రోగ్రాం

విశాలాంధ్ర - దేవీపట్నం : మండలంలోని మడిపల్లి గ్రామంలో దేవీపట్నం ఎస్సై రంగారావు ఆధ్వర్యంలో పోలీస్ అవేర్నెస్ ప్రోగ్రామ్ బుధవారం జరిగింది .యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా సత్ప్రవర్తన కలిగి ఉండాలని .మద్యం జూదం వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు.మితి మితిమీరిన వేగంతో వాహనాలు నడపటం వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు .

లక్కవరంలో విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభించిన ఎమ్మేల్యే ధర్మశ్రీ

విశాలాంధ్ర - చోడవరం : మండలంలోని లక్కవరం, సింహాద్రిపురం గ్రామాల్లో భారత్ నిర్మాణ సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ క్రింద నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ ను చోడవరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ బుదవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మ శ్రీ మాట్లాడుతూ అందరికీ ప్రజలందరికీ వైద్య, ఆరోగ్య సేవలు క్షేత్ర స్థాయిలో అందించేందుకు ప్రభుత్వం విలేజ్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పభుత్వ నిధులు రూ. 20 లక్షల ఎనబై వేల నిధులతో భవన నిర్మాణ పనులు పూర్తి చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గవరవరం పి.హెచ్.సి. వైద్యాధికారి ప్రదీప్ కుమార్, చోడవరం ఎం.పి.పి.గాడి కాసులమ్మ, లక్కవరం సర్పంచ్ శీరంరెడ్డి వెంకట రమణ (శ్రీను), హెల్త్ అసిస్టెంట్ ఏ. శ్రీనివాసరావు, సిహెచ్ఓ ఎం.ఝాన్సీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. చోడవరం ఇందిరా కాలనీ యువత ఏర్పాటు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, జగజ్జీవన రామ్ విగ్రహాల స్థాపనకు బుధవారం స్థానిక ఎమ్మెల్యే ధర్మ శ్రీ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి.గాడి కాసులమ్మ, సర్పంచ్ బండి నూకాలమ్మ శ్రీను. ఎం.పి.టి.సి. పొట్నూరు అరుణ, వార్డు మెంబర్ పి. అప్పారావు, ఎమ్మార్పీఎస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న దివ్యాంగునికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ నగరానికి చెందిన బత్తుల గణేష్ కు రెండు కాళ్లు వంకర్లు తిరిగిపోవడంతో నడవలేని పరిస్థితి. తల్లిదండ్రులు తన చిన్నతనంలోనే చనిపోయారు. తన బాబాయి కూడా బాగా పేదవారే తన పరిస్థితి బాగోలేకున్నా తన వద్దే ఉంటున్నాడు. తన బ్రతుకు తెరువు కోసం అనేక ఇబ్బందులు పడుతున్నాడు. అనారోగ్యంతో చిన్న చిన్న అవసరాలకు, ఆసుపత్రి మందులు ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవలే అనారోగ్యంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ హాస్పిటల్లో చేరగా శ్రీ బాపూజీ దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, కళా సేవా పీఠం వ్యవస్థాపకులు నందవరపు సోములు అతన్ని కలసి తన ఆరోగ్యం గురించి తెలుసుకొని కళా సేవా పీఠం సభ్యుల సహాయ సహకారాలతో బత్తుల గణేష్ కు 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం నందవరపు సోములు అందజేశారు .ఈ కార్యక్రమంలో స్థానిక స్వచ్ఛంద సంస్థ సభ్యులు కూడా పాల్గొన్నారు.

బూటకపు డీఎస్సీతో మరో మోసానికి దిగిన ప్రభుత్వం

విశాలాంధ్ర - చోడవరం : బూటకపు డీఎస్సీతో ఏ.పి.ప్రభుత్వం మరోమారు మోసానికి దిగినట్లు ఉత్తరాంధ్ర నిరుద్యోగ జె.ఏ.సి. పుల్లేటి గణేష్ ఆరోపిస్తున్నారు.ఆయన మీడియాతో బుదవారం సమావేశమై మాట్లాడుతూ క్యాబినెట్లో ఆమోదం పొంది 6,100 డీఎస్సీ ఉద్యోగాలతో నోటిఫికేషన్ ఇస్తామని తెలపడం ఇది ఒక మోసపూరిత నోటిఫికేషన్ అని తెలిపారు. ఏ.పి.లో నిరుద్యోగులను మోసం చేయడానికి ఆమోదించిన నోటిఫికేషన్ మాత్రమే అని, ఎన్నికల ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు 23 వేల టీచర్ ఉద్యోగాలు ఆంధ్రప్రదేశ్లో ఖాళీగా ఉన్నాయని, అధికారం చేపట్టగానే మెగా డీఎస్సీ పేరుతో నోటిఫికేషన్ ఇస్తామని వాగ్దానం చేసి ఓట్లు వేయించుకొని, అధికారం చేపట్టి ఇప్పుడు ఐదు సంవత్సరాల కాలయాపన చేసి , టీచర్ ఉద్యోగార్థుల ఉద్యమాల తర్వాత ఇప్పుడు ఎన్నికల ముందు నిరుద్యోగులను మరో మారు మోసం చేస్తున్నారు అన్నారు. 6100 ఉద్యోగాలకు క్యాబినెట్ ఆమోదం పొందిందని నోటిఫికేషన్ ఇస్తామని తెలియజేయడాన్ని ఉత్తరాంధ్ర నిరుద్యోగ జెఏసి నుండి తరఫునుండి ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం వెంటనే తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని కనీసం 15 వేల పోస్టులతో మెగా డిఎస్సి విడుదల చేసి పది లక్షల డీఎస్సీ ఉద్యోగార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల భవిష్యత్తులో జరగబోయే ఎన్నికల్లో నిరుద్యోగుల ఆగ్రహ జ్వాలలకు బలి కాక తప్పదని హెచ్చరిస్తున్నాం అని తెలియజేశారు.

నూతన ప్రాజెక్టులు ప్రారంభించిన అపర్ణ కన్స్ట్రక్షన్స్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : దక్షిణ భారతదేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ అయిన అపర్ణ కన్స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ లో రెండు గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్ ప్రాజెక్టులు - అపర్ణ న్యూలాండ్స్ అపర్ణ సరోవర్ టవర్స్- ను రూ. 2425 కోట్లు పెట్టుబడి తో ప్రారంభించినట్లు ప్రకటించింది. నగరంలో అత్యంత డిమాండ్ ఉన్న తెల్లాపూర్ మరియు నల్లగండ్ల ప్రాంతాలలో ఉన్న ఈ ప్రాజెక్టులు మొత్తం మీద 2500 కంటే ఎక్కువ అపార్ట్మెంట్లను కలిగి ఉన్నాయని అపర్ణ కన్స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ డైరెక్టర్ రాకేష్ రెడ్డి తెలిపారు. ఇవి దాదాపు 1475 చదరపు అడుగుల నుండి 3700 చదరపు అడుగుల వరకు వ్యక్తిగత యూనిట్ పరిమాణాలను అందిస్తాయన్నారు. ఈ ప్రాజెక్ట్ ఆవిష్కరణలు దక్షిణ భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ మార్కెట్లో అగ్రగామిగా ఉండాలనే కంపెనీ యొక్క నిరంతర ప్రయత్నాలకు ఉదాహరణగా నిలుస్తాయన్నారు. దాదాపు 14 కి పైగా ఎకరాల విస్తీర్ణంలో వున్న అపర్ణ న్యూలాండ్స్ ఔటర్ రింగ్ రోడ్కు అద్భుతమైన కనెక్టివిటీతో వ్యూహాత్మకంగా తెల్లాపూర్ వద్ద ఉందని ఈ ప్రాజెక్ట్ ఎనిమిది ఎత్తైన టవర్లను కలిగి ఉంది, ఒక్కొక్కటి 42 అంతస్తులతో మొత్తం 1976 యూనిట్లు ఉంటాయని చెప్పారు.

పాడేరు అసెంబ్లీలో బిజెపిని గెలిపించండి

విశాలాంధ్ర - జీకేవీధి : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పాడేరు అసెంబ్లీలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని అత్యధికమైన మెజారిటీతో గెలిపించాలని అరకు పార్లమెంట్ జిల్లా బీజేపీ యువ మోర్చా ప్రధాన కార్యదర్శి కాకురు శేఖర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాడేరు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ కూడా అందించడం జరిగిందన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2014 సంవత్సరంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అత్యధికంగా వ్యవసాయ రంగానికి ఎక్కువ ప్రాధాన్యత కలిగించడం జరిగిందన్నారు, పిఎం కిసాన్ నిధి,పసలీ భీమా, వ్యవసాయ రంగానికి ఎరువులు పై సబ్సిడీ, పిఎం కిసాన్ సమృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాడేరు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

పత్తి ప్రశాంత్‌ది పరువు హత్యే, ఆత్మహత్య కాదు

విచారణకు కుటుంబ సభ్యుల డిమాండ్

విశాలాంధ్ర - చోడవరం : చోడవరంలో అత్యంత సంచలనం రేకెత్తించిన జనవరి 11న జరిగిన పత్తి ప్రశాంత్ అనుమానాస్పద మృతిపై తగిన విచారణ జరిపించాల్సిందిగా డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను ముట్టడించారు. బుచ్చయ్యపేట మండలం వడ్డాదికి చెందిన మృతుడు ప్రశాంత్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ప్రశాంత్ ది ఆత్మహత్య కాదని, పరువు హత్యని ఆరోపిస్తున్నారు. దీనిపై పోలీసులు విచారణ జరిపి నేరస్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. ఎంతో బంగారు భవిష్యత్తు కలిగిన యువతను పరువు పేరుతో పొట్టన పెట్టుకున్న నిందితుల పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై అనకాపల్లి డీఎస్పీ సుబ్బరాజు మాట్లాడుతూ పోస్టుమార్టం రిపోర్ట్ రాగానే, కేసు విచారణ పూర్తి స్థాయిలో ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మృతుడు తల్లి, శిరిగిరి శెట్టి వెంకయ్య దొర(దొర పిల్ల), తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి నోచుకోని గ్రామ సచివాలయాలు, ఆర్‌బికె భవనాలు

విశాలాంధ్ర - యస్.రాయవరం : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా గ్రామ సచివాలయ పరిధిలో భవనాల నిర్మాణాన్ని చేపట్టడం జరి గింది. ఎస్. రాయవరం మండలం లో పలు గ్రామాల్లోని భవనాలు నిర్మాణం పూర్తయిన అధికారికంగా ప్రారంభించకపోవడంతో ప్రజల సేవలకు ఇబ్బందులు కలుగుతున్నాయి ముఖ్యంగా సుమారు ఆరు నెలల క్రితం నిర్మాణం పనులు పూర్తి అయ్యాయి గ్రామ సచివాలయ భవనాలు గుడివాడ, సర్వసిద్ధి, సైతారు పేట, గోకులపాడు గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు గుడివాడ, గోకులపాడు, తిమ్మాపురం ఉప్పరాపల్లి గ్రామాలు, ఆరోగ్య కేంద్రాలు గుడివాడ, వమ్మవరం గ్రామాలలో పనులను పూర్తి చేయడం జరిగింది. అయితే ప్రారంభోత్సవానికి ప్రజా ప్రతినిధులు సమయం కేటగించకపోవడంతో ఈ భవనాలు ప్రారంభ కాకుండా కనిపిస్తున్నాయి. కోట్లు ఖర్చుపెట్టి ఈ నిర్మాణాలు చేపట్టినప్పుడు సకాలంలో ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తే ఎంతో ఉపయోగకరమని పలువురు అంటున్నారు. ఈ విషయం మండల పరిషత్ ఇంజనీర్ దర్గా శంకర్ ప్రస్తావించగా స్థానిక ఎమ్మెల్యే చేత ప్రారంభోత్సవం చేయించడానికి సిద్ధం చేయడం జరిగిందని సమయం ఇచ్చిన వెంటనే ప్రారంభిస్తామని వివరణ ఇచ్చారు.

సన్మానం - బహుమానం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలలో రంపచోడవరంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ యందు వి.అర్.పురం మండలం నుండి వడ్డిగూడెం సచివాలయం క్రికెట్ టీమ్ విజయం సాధించి నేడు పాడేరులో జరగబోవు జిల్లాస్తాయి పోటీకి సిద్దమైన ఆటగాలను వడ్డిగూడెం సచివాలయం యందు మండల వై. యస్. అర్ సి పి కన్వీనర్ మాదిరెడ్డి. సత్తిబాబు జె సి. యస్. మండల ఇంచార్జి బొడ్డు. సత్యనారాయణ శాలువాలు తో సత్కారించిన్నారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో విజయం సాధించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. మండలం డివిజన్ స్థాయిలో విజయం సాధించినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా ఆటలలో విజయం సాదించాలి అనీ ఆయన కోరారు. ఈ క్రికెట్ టీమ్ కు బోటు యూనియన్ తరపున పదివేల రూపాయలు ఆర్థిక సాయం గా బహుమానం అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమన్ సచివాలయం కన్వీనర్ నాగార్జున బొర్రా. వంశీ గణిత్రీ. నరసింహారావు సోషల్ మీడియా కోర్డనేటర్ పి. పవన్ సచివాలయం డి.జె. నాగు టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లను సిద్ధం చేయండి : సబ్ కలెక్టర్ ఆదేశం

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : బుధవారం రాజవొమ్మంగి వచ్చిన రంప చోడవరం సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బూత్ లెవెల్ ఆపిసర్స్ తో సమావేశం నిర్వహించారు, ఎన్నికలు సమీపిస్తున్నందున అన్ని పోలింగ్ బూత్ లలో తాగునీరు, టాయిలెట్స్, విద్యుత్, వికలాంగులు వచ్చేందుకు వీలుగా ర్యాంపులను ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు,ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుబ్రహ్మణ్యాచారి పాల్గొన్నారు.

రావికమతం ఎంపీడీఓగా బానోజీరావు

విశాలాంధ్ర - రావికమతం : రావికమతం మండలం నూతన ఎంపీడీఓ గా హెచ్. బానోజీరావు (ఎఫ్ఏసి) బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు ఇక్కడ పనిచేసిన వెంకన్న బాబును శ్రీకాకుళం జిల్లాకు బదిలీచేసారు. ఈయన స్థానంలో కోటవురట్ల మండలంలో ఈఓపిఆర్డి గా పనిచేస్తున్న బానోజీరావుకు పూర్తిబాధ్యతలు అప్పగిస్తూ ఇక్కడకు బదిలీ చేసారు. ఈమేరకు బుధవారం బాధ్యతలు చేపట్టేరు. మండల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

జిల్లా స్థాయి పోటీలలో ఫజుల్లాబాద్ టీమ్ ప్రతిభ

విశాలాంధ్ర - దేవీపట్నం : వైసిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం- ఆంధ్ర ఆటలు లో అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు లో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో రంప చోడవరం నియోజక వర్గం దేవీపట్నం మండలం ఫజుల్లాబాద్ గ్రామానికి చెందిన కబడ్డీ టీమ్ అరకు నియోజక వర్గం టీమ్ ను 75 -25 తేడాతో ఓడించి తమ ప్రతిభను కనపరిచి జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచారు.ఈ సందర్భంగా మండలంలో రాజకీయ నాయకులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.టీమ్ కు అభినందనలు తెలిపారు .

యూత్ ట్రైనింగ్‌కు దరఖాస్తులు చేసుకోండి

విశాలాంధ్ర - రంపచోడవరం : డివిజన్ కేంద్రమైన రంప చోడవరం లో గిరిజన యువతీ యువకులకు ఆర్థికా భివృద్ధి తోడ్పాటుకు యూత్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా ఇచ్చే శిక్షణా కోర్సులకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని రంప చోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే బుధవారం ఓ ప్రకటలో పేర్కొన్నారు .ఈ ట్రైనింగ్ సెంటర్ ద్వారా డ్రైవింగ్ బ్యూటీషియన్ కోర్సు హ్యాండ్ ఎంబ్రా యిడింగ్ పుట్టగొడుగుల పెంపకం వెదురుతో వస్తువులు తయారీ కోర్సులను 30-60 రోజుల వ్యవధిలో ఉచిత భోజన వసతితో శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు.ఆసక్తి కలిగిన అభ్యర్థులు వెలుగు ఏపీడి కి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

2వ విడత జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - భీమిలి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "2వ విడత జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమము జి.వి.ఎమ్.సి., జోన్-1, భీమిలి, జోనల్ పరిధిలో గల 2వ వార్డు, బొగ్గురోడ్డు-02 సచివాలయం ప్రాంగణములో జీరుపేట నందు తేదిః 01.02.2024 న ఉ.గం. 9.00 ని.ల నుండి సా.గం. 5.00 ని.ల వరకు గౌ శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారు, స్థానిక శాసన సభ్యుల వారిచే ప్రారంభించి నిర్వహించబడును. కావున సదరు కార్యక్రమమునకు బొగ్గురోడ్డు-02 సచివాలయం పరిధిలో గల నగర ప్రజలు హాజరు అయ్యి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమును వినియోగించుకొనవలసినదిగా అనగా సదరు కార్యక్రమములో నిష్ణాతులు అయిన వైద్యులచే అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు, అవసరమగు మందులు సరఫరా మరియు అవసరమైనచో శస్త్ర చికిత్స నిమిత్తం సంబంధిత హాస్పటిలకు సిఫార్సు చేయడం జరుగుతోందని జీవీఎంసీజోనల్ కమిషనర్ తెలిపారు

పది పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - రావికమతం : ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణత సాధించేవిధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శిక్షణ అందివ్వాలని అనకాపల్లి జిల్లా విద్యాశాఖధికారిణి ఎం. వెంకట లక్ష్మమ్మ సూచించారు. ఎన్నికల పర్యవేక్షణలో భాగంగా బుధవారం కొత్తకోట జెడ్ పి హైస్కూల్, పి. పొన్నవోలు ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఆయా పాఠశాలల్లో పోలింగ్ బూతులలో మౌలికవసతులు, ర్యాంపు సౌకర్యం వున్నది, లేనిది పరిశీలించారు. ఆనంతరం పదవ తరగతి క్లాస్ రూంకి వెళ్ళి విద్యార్థులు తో మాట్లాడేరు.వారి నోటుబుక్స్ పరిశీలించి పలు ప్రశ్నలు వేశారు.ఈ ఏడాది పరీక్షలలో అందరూ కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి, ఆణిముత్యాలకు ఎంపిక కావాలన్నారు. పరీక్షలు సమిపిస్తున్నందున భయపడకుండా వ్రాయాలని, మీకు ఏమైనా డౌట్ ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. ఈఏడాది మీ స్కూల్ నుంచి ఎంతమంది విద్యార్థులు హాజరువుతున్నారని, వీరిలో ఎంతమంది వెనుకబడి వున్నారని స్థానిక హెచ్ ఎం నాగేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు.

నేటి నుంచి చింతపల్లిలో సువార్త స్వస్థత మహాసభలు

విశాలాంధ్ర - చింతపల్లి : చింతపల్లిలో నేటి నుంచి మూడు రోజులపాటు సువార్త స్వస్థత మహా సభలు జరగనున్నాయి. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణ లో ఫిబ్రవరి 1 .2 .3 తేదీలలో గురు, శుక్ర, శనివారాలలో నిర్వహించు సువార్త స్వస్థత మహాసభలు ప్రతి రోజు సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమగును. దైవ వర్తమానికులు రవి అబ్రహం (వకీల్) ఉత్తర భారతదేశం ఆఫ్రికా ప్రాంత పరిచర్యలు ఈయన అనేక దేశాలలో ప్రార్థనల ద్వారా ఏసుక్రీస్తు పేరిట అనేక రోగాలనుండి విడుదల కలుగుచున్నవని, రోగ పీడత వేదన బాధలు, కుటుంబ సమస్యల కొరకు నిత్యము దైవజనులు రవి అబ్రహం ప్రార్థిస్తున్నారని, ఏసుక్రీస్తు పేరిట వేలాదిగ రోగులు స్వస్థపరచబడుటకు మీరు విశ్వాసంతో రండని రక్షణ స్వస్థత ఆశీర్వాదం పొందండని ప్రచారం ద్వారా తెలియపరుస్తున్నారు. మూడవ తేదీన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు యూత్ ఫైయర్ కాన్ఫరెన్స్ నిర్వహించ బడునని, చింతపల్లి. గూడెం .జి మాడుగుల మండలాలకు చెందిన పాస్టర్స్, పెద్దలు, విశ్వాసులు విచ్చేసే ఈ సువార్త స్వస్థత మహాసభలలో వేలాదిగా పాల్గొని దైవ వర్తమానికులు రవి అబ్రహం ప్రార్థనలు వినడమే కాకుండా రక్షణ స్వస్థత ఆశీర్వాదం పొందాలని స్థానిక దైవజనులు కోరారు.

బాధ్యతలు స్వీకరించిన జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా కె. మయూర్ అశోక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విజయనగరం జేసీగా పనిచేసిన ఆయన జిల్లాకు బదిలీపై వచ్చారు. విశాఖపట్టణం వచ్చిన ఆయన ముందుగా జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జునను ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ తన ఛాంబర్ కు చేరుకొని ఉదయం 11.49 గంటలకు ఫైల్ పై సంతకం చేసి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా పలువురు జిల్లా ఉన్నతాధికారులు, వివిధ విభాగాల అధిపతులు జేసీని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, సమాచార పౌర సంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు వి.మణిరామ్, జిల్లా రిజిస్ట్రార్ సృజన, రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులు, కలెక్టరేట్‌లోని వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు, తహశీల్దార్లు, ఇతర అధికారులు జేసీని కలిసిన వారిలో ఉన్నారు.

రైతులతో సమావేశమైన సైంటిస్టులు

విశాలాంధ్ర - జీకేవీధి : కమ్యూనిటీ పోలీసుల భాగంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు చింతపల్లి అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆధ్వర్యంలో భాగవతుల చారిటబుల్ ట్రస్ట్ వ్యవసాయ సైంటిస్టులతో జికే.వీది మండలం సాగులు, లక్కవరం, కుంకుమపూడి గ్రామాలకు చెందిన రైతులతో చింతపల్లి నందు గత వారం సమావేశం ఏర్పాటు చేయడమైనది. రైతులు ప్రస్తుతం పండిస్తున్న పంటలను, అక్కడ ఉన్నటువంటి వ్యవసాయ భూములను, అందుబాటులో ఉన్న నీటి వనరులను పరిశీలించి సదరు గ్రామాలు రైతులతో మాట్లాడి వారు ప్రస్తుతం అవలంబిస్తున్న వ్యవసాయ పద్ధతులను తెలుసుకొని సదరు గ్రామాలను భవిష్యత్తులో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు చేకూర్చే విధంగా ఉండే సేంద్రీయ ఎరువుల ద్వారా పండించే పంటలను, వ్యవసాయ పద్ధతులను, సాంకేతిక పరిజ్ఞానాన్ని సదరు గ్రామాల రైతులకు ట్రైనింగ్ ద్వారా అందించి, మంచి విత్తనాలు సరఫరా చేసి, విత్తనం దశ నుండి పంట చేతికి వచ్చే దశ వరకు ప్రతి దశను వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రత్యక్షంగా పరిశీలించి ఎప్పటికప్పుడు తగిన సూచనలు సలహాలు తో పాటు సాంకేతిక సహాయాన్ని ఇస్తూ సేంద్రీయ ఎరువుల ద్వారా మంచి దిగుబడులు వచ్చే విధంగా భవిష్యత్ కార్యాచరణ చేయబడుతుందని వివరించారు.

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి



విశాలాంధ్ర - పద్మనాభం : ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యా ర్థుల సంఖ్యను పెంచడానికి పిల్లలకు రుచికరమైన పౌష్టికాహారం అందించాలనే మంచి లక్ష్యాలతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో, కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలవుతుంది. మంచి లక్ష్యాలతోను ప్రారంభించినటువంటి ఈ పథకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యాలకి విరుద్ధంగా ఈ పథకాన్ని నీరుగారుస్తున్నాయి. ఈ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. గత 23 సం?ల నుండి మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులతో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఆ ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుంది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు పాదయాత్ర సందర్భంగా మేము అధికారంలోకి వస్తే రూ.10 వేలు వేతనం ఇస్తామని హామి ఇచ్చారు.

మండల, గ్రామ కమిటీ సభ్యులు ఎన్నికలకు సిద్ధం అవ్వాలి

విశాలాంధ్ర - రాంబిల్లి : అచ్యుతాపురం మండలం జనసేన పార్టీ ముఖ్య నాయకులు, మండల కమిటీ సభ్యులు గ్రామ కమిటీ సభ్యులు అందరితో కలిసి జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ సుందరపు విజయ్ కుమార్ అధ్యక్షతన బుధవారం నాడు హరిపురంలో గల పార్టీ ప్రధాన కార్యాలయంలో మండల పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ మరో రెండు నెలలు ఎన్నికలు వస్తున్నాయని మండలంలోని ముఖ్య నాయకులు, మండల కమిటీ సభ్యులు,గ్రామ కమిటీ సభ్యులు ఎన్నికలకు పూర్తిగా సంసిద్ధంగా ఉండాలని దిశా నిర్దేశం చేశారు.ఈ రెండు నెలలు పూర్తిగా నాయ కులందరూ గ్రామాల్లోని ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు జనపరెడ్డి శ్రీనివాసరావు, అచ్చుతాపురం మండల పార్టీ అధ్యక్షులు బైలపూడి శ్రీ రామదాసు, ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా కార్యదర్శులు మోటూరు శ్రీ వేణి, రేఖ అప్పలరాజు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొక్కెర గడ్డ పవన్ విజయ్, పప్పల రమణ, మెరుగు ప్రవీణ్ కుమార్, చొడపల్లి అప్పారావు, చోడపల్లి నాయుడు, ఇతర నాయకులు మండల కమిటీ సభ్యులు గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.